# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 482 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్,మంగళవారం.07.10.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి











## చింతామణిలో ఏపీ డిప్యూటీ సీఎం.కర్ణాటక పోలీసుల హై అలర్ట్

**ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన ఏపీ డిప్యూటీ సీఎం**
**భారీగా తరలివచ్చిన అభిమానులు, తీవ్ర ఉత్కంఠ**
**1500 మందికి పైగా పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు**
**అధికారుల పర్యవేక్షణలో పటిష్ఠమైన భద్రతా వలయం**
**పాసులు ఉన్నవారికి మాత్రమే లోపలికి అనుమతిస్తున్న పోలీసులు**




**కర్ణాటక/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6**

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కర్ణాటక పర్యటన సందర్భంగా అక్కడ అసాధారణ భద్రతా ఏర్పాట్లు చేశారు. చిక్కబళ్లాపూర్ జిల్లాలోని చింతామణి పట్టణంలో ఆయన ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ విషయం తెలుసుకున్న వేలాది మంది అభిమానులు ఆయన్ను చూసేందుకు తరలిరావడంతో పట్టణంలో తీవ్ర ఉత్కంఠ వాతావరణం నెలకొంది. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కర్ణాటక పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పవన్ పర్యటన నేపథ్యంలో చింతామణి పట్టణం పూర్తిగా పోలీసుల ఆధీనంలోకి వెళ్లింది. కోలార్, చిక్కబళ్లాపూర్, బెంగళూరు గ్రామీణ ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా నుంచి కూడా అభిమానులు వేల సంఖ్యలో కార్యక్రమ స్థలికి పోటెత్తారు. దీంతో పరిస్థితిని అదుపులో ఉంచేందుకు సుమారు 1,500 మందికి పైగా పోలీసు సిబ్బందిని మోహరించారు. ఇద్దరు ఎస్పీలు, ముగ్గురు అదనపు ఎస్పీలు, ఆరుగురు డీఎస్పీల పర్యవేక్షణలో ఈ భద్రతా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

ఈ సందర్భంగా చిక్కబళ్లాపూర్ ఎస్పీ కుశాల్ చోక్సీ మాట్లాడుతూ, కేవలం పాసులు ఉన్నవారిని మాత్రమే కార్యక్రమ ప్రాంగణంలోకి అనుమతిస్తున్నామని స్పష్టం చేశారు. నకిలీ పాసుల బెడదను నివారించేందుకు ప్రతి పాసును క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి పంపుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరినీ మెటల్ డిటెక్టర్లతో తనిఖీ చేస్తున్నామని ఆయన వివరించారు.

నటుడిగా కర్ణాటకలో పవన్ కల్యాణ్‌కు పెద్ద సంఖ్యలో అభిమానులు ఉన్నారు. ఇటీవల ఆయన నటించిన 'ఓజీ' చిత్రం కూడా భారీ విజయం సాధించింది. గతంలో 'కాంతార' సినిమా విషయంలో చెలరేగిన వివాదాన్ని పవన్ తన చొరవతో సర్దుమణిగేలా చేయడం పట్ల కన్నడ ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. ప్రాంతీయ విభేదాలకు అతీతంగా సినిమాను ఒక కళారూపంగా చూడాలని ఆయన ఇచ్చిన పిలుపు అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఏపీ డిప్యూటీ సీఎంగా ఉన్న ఆయన పొరుగు రాష్ట్రంలో పర్యటించడం రాజకీయంగానూ ప్రాధాన్యతను సంతరించుకుంది.

## సుప్రీంకోర్టులోనే చీఫ్‌జస్టిస్ గవాయ్‌పై దాడికి ప్రయత్నం!



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6**

భారత జ్యూడిషియరీ చరిత్రలోనే బ్లాక్ డేగా ఈ సోమవారం నిలిచిపోతుంది. సుప్రీంకోర్టు ధర్మాసనం కేసు విచారణ జరుపుతున్న సమయంలో ఓ లాయర్ నేరుగా సీజేఐ గవాయ్‌పై దాడికి ప్రయత్నించారు. చెప్పును ఆయనపై విసిరారు. ఆ లాయర్ చేస్తున్న పని చూసి దిగ్భ్రాంతికి గురైన మిగతా లాయర్లు ఆపే ప్రయత్నం చేశారు. ఈ ఘటన సుప్రీంకోర్టులో సంచలనం సృష్టించింది. ఇలాంటి దాజులకు భయపడేది లేదని సీజేఐ గవాయ్ ప్రకటించారు. చీఫ్ జస్టిస్‌పై ఆ లాయర్ ఎందుకు దాడి చేయడానికి ప్రయత్నించారన్న దానిపై స్పష్టత లేదు. ఇటీవల సీజేఐ గవాయ్.. హిందూ ధర్మాన్ని కించపరిచారని ఆరోపణలు వచ్చాయి. ఓ కేసు విషయంలో దేవుడిని అడగండి అని వ్యాఖ్యానించినట్లుగా ప్రచారం జరిగింది. దానికి ఆయన వివరణ కూడా ఇచ్చారు. తాను ఏ మతాన్ని కించ పరచలేదని స్పష్టం చేశారు. సనాతనాన్ని కించపరిచారని ఆ లాయర్ దాడి చేసినట్లుగా కొన్ని వర్గాలు చెబుతున్నాయి. కానీ అంతర్గతంగా ఇంకేమైనా కారణం ఉంటుందని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సీజేఐ గవాయ్‌పై దాడిచేసిన లాయర్ పేరు రాకేష్ కిషోర్ గా గుర్తించారు. లాయర్‌ను అరెస్ట్ చేసి, కోర్టు గౌరవానికి అవమానం చేసినందుకు కాంటెంప్ట్ కేసు నమోదు చేయవచ్చని పోలీసులు చెబుతున్నారు. ఇలాంటి ఘటనలపై అసలు దృష్టి పెట్టవద్దని..యథావిధిగా కోర్టు కార్యకలాపాలు కొనసాగించాలని సీజేఐ ఆదేశించారు. దాంతో సుప్రీంకోర్టులో కార్యకలాపాలు యథావిధిగా సాగాయి.

## శ్రీ దుర్గమ్మ అమ్మవారి నూతన ఆలయం ప్రారంభించిన మంత్రి సీతక్క





**ములుగు నివాస్ న్యూస్ అక్టోబర్ 6**

నాడు మల్లంపల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ అమ్మవారి నూతన ఆలయం ప్రారంభానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొని కొబ్బరి కాయ కొట్టి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో మనం అమ్మవారు దుర్గమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించామని నిర్మాణ పనులు పూర్తి చేసి ఈ రోజు ఆలయ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని సీతక్క,అన్నారు ములుగు నియోజకవర్గం వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులు చేస్తున్నామని ప్రతి గ్రామంలో అన్ని విధాలుగా ప్రతి ఒక్క పని పూర్తి చేస్తున్నామని ప్రజా ప్రభుత్వం ద్వారా ములుగు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ గారు,గ్రామ కమిటీ అధ్యక్షుడు హాట్కర్ స్వామి, సాదం సాంబయ్య,కరివేద రాజిరెడ్డి,మూల రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ భూక్యా రాజునాయక్,దొంతి ప్రతాప్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ భూక్యా అమృతమ్మ,అజ్మీర మోహన్,భూక్యా క్రిష్ణ,మాజీ వార్డు సభ్యులు,రాజబాబు, కందికొండ శ్రవణ్ కుమార్,యూత్ నాయకులు ఐత శ్రీను,రామాచారి, రంజిత్,కుమారస్వామి, సాదం జైపాల్,మోత్కురి కుమారస్వామి,నంద రవి,సుధాకర్,రాములు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనపై సర్వత్రా ఆగ్రహం

**స్థానిక బిజెపి ఎమ్మెల్యేల్లో సైతం అసంతృప్తి**
**తక్షణమే తొలగించాలని కేంద్రంపై ఒత్తిడి**



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6**

న్యూఢిల్లీ : స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం మణిపూర్‌లో ఆదివాసీ తెగల మధ్య హింసాగ్ని రాజేసిన బిజెపి.. ఇప్పుడు నష్టనివారణకు పడరాని పాట్లు పడుతోంది. అనిశ్చితి పేరిట ఇక్కడ విధించిన రాష్ట్రపతి పాలనపై గిరిజన తెగలతో పాటు స్థానిక బిజెపి ఎమ్మెల్యేల్లోనూ తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇది ఇలానే కొనసాగితే పట్టుకోల్పోతామనే ఆందోళన స్థానిక బిజెపి నేతల్లో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో తక్షణమే రాష్ట్రపతి పాలన ఎత్తివేయాలని బిజెపి అధినాయకత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. ఈ క్రమంలోనే మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను ఎత్తివేసి, కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశంఇవ్వాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరేందుకు ఆ రాష్ట్రానికి చెందిన బిజెపి శాసనసభ్యుల బృందం ఆదివారం ఢిల్లీకి చేరుకుంది.ఈ బృందానికి మాజీ ముఖ్యమంత్రి ఎన్ బీరేన్ సింగ్ నేతృత్వం వహిస్తున్నారు.గిరిజన తెగల మధ్య ఘర్షణలు చెలరేగడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 13 నుంచి మణిపూర్‌లోరాష్ట్రపతిపాలనకొనసాగుతోంది.గడువు ముగియడం తో పార్లమెంట్ అనుమతితో ఆగస్టులో మరో అరు నెలలు పొడిగించారు. రాష్ట్రం కేంద్ర పాలనలో ఉన్నప్పటికీ శాసనసభను రద్దు చేయకుండా సుప్త చేతనావస్థలో ఉంచారు. దీంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బిజెపి ఎమ్మెల్యేలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఢిల్లీకి వెళ్లే ముందు ఇంఫాల్ విమానాశ్రయంలో మాజీ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ మీడియాతో మాట్లాడారు. బిజెపి కేంద్ర నాయకత్వంతో సమావేశమై మణిపూర్‌లో సాధ్యమైనంత త్వరగా కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరతామని చెప్పారు. నిరాశ్రయులైన స్థానిక ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు చేపట్టాల్సిన చర్యలపై కూడా చర్చిస్తామన్నారు.

## న్యూయార్క్ ఈ నెల 8 నుంచి ఐరాస 80వ సర్వసభ్య సమావేశాలు.

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 6 ఐరాస సర్వసభ్య సమావేశాలకు భారత్ నుంచి అనధికారిక ప్రతినిధులుగా 31 మంది ఎంపీలను పంపాలని లోక్ సభ సంచివాలయం నిర్ణయం రెండో బృందానికి పురందేశ్వరి నేతృత్వం ఈ నెల 8 నుంచి 14వ తేదీ మధ్య న్యూయార్క్ కు వెళ్లనున్న బీజేపీ ఎంపీ పీపీ చౌదరి నేతృత్వంలోని తొలి బృందం. ఈ నెల 21 నుంచి 31 మధ్య రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి నేతృత్వంలో న్యూయార్క్ కు రెండో బృందం. తొలి బృందంలో టీడీపీ ఎంపీ శ్రీభరత్, తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ.



# అమరావతి వర్కింగ్ జర్నలిస్టుల-అసోసియేషన్ ఐక్య ప్రెస్ క్లబ్ - బ్రోచర్ను ఆవిష్కరించిన

గుంటూరు పార్లమెంటరీ సభ్యులు-కేంద్ర మంత్రి-పెమ్మసాని చంద్రశేఖర్!
ఏ.పీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి. మాణిక్యరావు!
పత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు రామాంజనేయులు!
త్వరలోనే మంత్రి పార్థసారథి- ప్రముఖ నాయకులతో- అధికారులతో-బ్రోచర్స్ ను ప్రారంభిస్తా!
తిరువూరు పట్టణంలో కార్యాలయాన్ని ప్రముఖ రాజకీయవేతలతో ప్రారంభిస్తా!
అమరావతి వర్కింగ్-జర్నలిస్టుల అసోసియేషన్-ప్రెసిడెంట్ (అధ్యక్షులు)మెహర్ బాబా వాసం!

**నివాస్ న్యూస్ తిరువూరు:అక్టోబర్,7**

అమరావతి వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ బ్రోచర్సును గుంటూరులో జరిగిన ఏ.పీ లిడ్ క్యాప్ ఆవిర్భవ దినోత్సవ వేడుకల సందర్భంగా విచ్చేసిన నాయకులు గుంటూరు పార్లమెంటరీ సభ్యులు.కేంద్రమంత్రి. పెమ్మసాని చంద్రశేఖర్,ఏపీ లెట్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు,పత్తిపాడు నియోజవర్గ శాసనసభ్యులు రామాంజనేయులు,ఈ బ్రోచర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ అసోసియేషన్ పెట్టకు గల కారణాలను వారికి వివరించారు. జర్నలిజం అంటే కత్తులు మీద సాన లాంటిదని ఒక మహానుభావుడు చెప్పారు. సమాజంలో ఇవాళ జర్నలిజాన్ని చంపేసి జర్నలిజ తత్వం లేని విలేకరిజంతో పుట్టగొడుగుల్లాగా పుట్టుకొచ్చినటువంటి విలేకరులు కొందరు అవినీతి.అక్రమాలను వెలుగు తీసి ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలను,ప్రజలను కాపాడు కుండా. కొందరు అవినీతిపరులైన అధికారులకు,నాయకులకు తొత్తులుగా పనిచేస్తూ. నియోజకవర్గ మండల కేంద్రాలలో ప్రెస్ క్లబ్బుల పేరు చెప్పి అసలు ప్రెస్ క్లబ్ లేకుండానే అక్రమ వసూళ్లకు పాల్పడే వారు కొందరైతే మరికొందరు ప్రెస్ క్లబ్ పెట్టాలని ఆలోచనతో ఉన్నప్పుడు ఆ ప్రెస్ క్లబ్ కి వెన్నుపోటు పొడిచి ఫోర్జర్ తో మరో ప్లస్ క్లబ్బు ఏర్పాటు చేసుకుని తద్వారా కొందరు అధికారులకు నాయకులకు భజన చేస్తూ నియోజకవర్గ ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్న నేపథ్యంలోనే ఒక నియోజకవర్గంలోనే కాక రాష్ట్రమంతటా ఒక అసోసియేషన్ స్థాపించుకొని తద్వారా ప్రభుత్వానికి,ప్రభుత్వ అధికారులకు,ప్రతినిధులకు, ప్రజలకు వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ




దృష్టికి చేర్చాలని సంకల్పంతోనే ఈ అమరావతి వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ ని ప్రభుత్వం వద్దనుండి రిజిస్ట్రేషన్ పొంది ఈరోజు ప్రభుత్వ ప్రతినిధులతో ఈ బ్రోచర్లను ప్రారంభించామని అమరావతి వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు,మెహర్ బాబా తెలిపారు. ఈ అసోసియేషన్ ద్వారా తిరువూరు నియోజవర్గంలో జర్నలిజం పేరుతో దందాలు చేస్తూ ప్రజలను,అధికారులను, ప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేస్తున్న కొందరు విలేకరుల పరిస్థితులను కూడా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు మెహర్ బాబా తెలిపారు.

## లయన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో. విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో .మక్తల్ మండల కేంద్రంలో.లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సత్యాంజనేయులు తెలిపారు. డిస్టిక్ విజన్ చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు, పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సహకారంతో దాదాపు 60 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సలు అవసరమైన 30 మందిని పాలమూరు కంటి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు వేలాదిమంది కంటి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరం తో పాటు ఇతర అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సెక్రెటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ మామిళ్ళ పృథ్వీరాజ్, సీనియర్ సభ్యులు డివి చారి, అంబాదాస్ రావు, కట్టా వెంకటేష్, మఠం వాదిరాజ్, కంటి వైద్య నిపుణులు జ్యోతి, సిబ్బంది ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జిల్లా, డివిజన్, మండల స్థాయి కార్యాలయాల వారిగా అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు.



**నివాస్ న్యూస్ / మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా.**

సమాచార హక్కు చట్టం -2005 వారోత్సవాలలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జిల్లా, డివిజన్, మండల స్థాయి కార్యాలయాల వారిగా అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార హక్కు చట్టం 2005 వారోత్సవాలలో భాగంగా ఈ నెల 5 నుండి 12వ తేది వరకు సమాచార హక్కు చట్టం పై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించి విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో అన్ని కార్యాలయాలలో మరియు మున్సిపల్ కమీషనర్ కార్యాలయాలలోఈ అవగహన సదస్సులను ఏర్పాటు చేసి ప్రజలకు సమాచార హక్కు చట్టం గురించి తెలియజేయడమే కాకుండా, ఈ చట్టాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి, చట్టం వల్ల కలిగే ప్రయోజనం గురించి ప్రజలలో పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.

## తెలంగాణ జాగృతి రెండవ విడత రాష్ట్ర కార్యవర్గం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6**

సామాజిక కోణంలో తెలంగాణ జాగృతి రెండో విడత రాష్ట్ర కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రకటించిన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎస్టీ నేత ఎల్.రూప్సింగ్ నాయక్, ఉపాధ్యక్షులుగా రియాజుద్దీన్, మంచాల వరలక్ష్మి, పుస్కూరి శ్రీకాంత్రావు, కొట్టాల యాదగిరి, కోల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రంగు నవీన్ఆచారి, కార్యదర్శులుగా జాడి శ్రీనివాస్, గుంటి సుందర్, సేనాపతి అర్చన నియమితులయ్యారు.

## తెలంగాణ కర్ణాటక సరిహద్దులో భారీ డ్రగ్స్ పట్టివేత వీటి విలువ రూ. 73,12,50 ఉంటుందని అంచనా!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్**

తెలంగాణ - కర్ణాటక అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు సంగారెడ్డి జిల్లా మడ్గి గ్రామ శివారు ఎక్సైజ్ అధికారులు అక్రమంగా తరలిస్తున్న 46 కిలోల నైట్రోజెఫమ్ ను పట్టుకొన్నారు మత్తు పదార్థాలను గోవా నుండి హైదరాబాద్ వస్తున్న ట్రావెల్స్ బస్సులో స్వాధీనం చేసుకున్నారు. గుల్బర్గాలో ఓ వ్యక్తి బస్సులో వేశాడని వాటిని హైదరాబాద్‌లో తీసుకుంటారని డ్రైవర్ పోలీసులకు తెలిపారు. డ్రైవర్‌ను అరెస్టు చేసి బస్సును స్వాధీనం చేసుకున్నారు.

## పోరాటాలతోనే చేనేతను రక్షించుకోవాలి

సత్తెనపల్లి : చేనేత రంగాన్ని నిర్వీర్యం చేయటానికి పాలకులు కంకణం కట్టుకున్న నేపథ్యంలో పోరాటాల ద్వారా చేనేతను రక్షించుకుందామని ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. రెండ్రోజులపాటు నిర్వహించే సంఘం 11వ రాష్ట్ర మహాసభ పట్టణంలోని పోలా రామాంజనేయులు నగర్, జెఎన్ శేషయ్య ప్రాంగణం (పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం)లో సోమవారం ప్రారంభమైంది. ప్రారంభ సభకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.శివదుర్గారావు అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగేశ్వరరావు, కాంగ్రెస్ చేనేత రాష్ట్ర అధ్యక్షులు రామనాథం పూర్ణచంద్రరావు, చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.భాస్కరయ్య మాట్లాడారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మంది కార్మికులు ఆధారపడి పనిచేస్తున్న రంగం చేనేత రంగాన్ని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని, అందరం చేనేత దుస్తులు వాడాలంటూ మాటలకే పరిమితం అవుతున్నారని విమర్శించారు.


## క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు అందజేత.





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ టెన్నికైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5న హైదరాబాద్ ఎల్బీ స్టేడియం టెన్నికాయిట్ గ్రౌండ్లో జరిగిన 11వ, రాష్ట్రస్థాయి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ పోటీలలో నారాయణపేట జిల్లా బాలికలు పాల్గొని, క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి, 22 జిల్లాలు పాల్గొన్న పోటీలలో 6వ స్థానం పొందినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా టెన్నికైట్ చైర్మన్ బి.గోపాలం తెలిపారు. రిటైర్మెంట్ తర్వాత కూడా టెన్నికాయిట్, ఇతర క్రీడలకు సేవలందిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలమును రాష్ట్ర అధ్యక్షుడు రాకేష్ అగ్రవాల్, ప్రధాన కార్యదర్శి పిఎన్. వెంకటేష్ శాలువతో మెమొంటోను అందజేసి ఘనంగా సన్మానించి, అభినందించారు. అలాగే రాష్ట్రస్థాయి సీనియర్ టెన్నికాయిట్ క్రీడలలో నారాయణపేట జిల్లా ఆరో స్థానం పొంది నందుకు రాష్ట్ర ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి పి. మల్లారెడ్డి, షాట్స్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి, సైకిలింగ్ ప్రధాన కార్యదర్శి విజయకాంతరావు, నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దీప, కోశాధికారి డి. రాము క్రీడాకారిణులను, పిఈటిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడి, రామ చంద్రమ్మ క్రీడాకారిణులు దివ్య, అనూష, రాధమ్మ, సౌమ్య, అంకిత, తేజస్విని శ్రావ్య శ్రీ, పాల్గొన్నారు

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ( 61 ) ఫిర్యాదులు......





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి లతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్ట ర్ రాధిక గుప్తా స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ( 61 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్ లొ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూక్య విక్రమ్ లావణ్య ఎంగేజ్మెంట్ లో పాల్గొన్న కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ రవినాథ్ లక్ష్మణ్ నాయక్ అచ్చులాల్ రాజన్న





హనుమకొండ జిల్లా అక్టోబర్ 6 న్యూస్ హన్మకొండ జిల్లా గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీ లో ఈరోజు సునావత్ బుజ్జి లక్ష్మణ్ నాయక్ కుమార్తె లావణ్య భూక్య విక్రమ్ తో ఈరోజు ఎంగేజ్మెంట్ చేయడం జరిగింది ఈ ఎంగేజ్మెంట్ లో పాల్గొన్న ముఖ్య నాయకులు కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్ లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ లావుడియా వనిత గోవర్ధన్ నాయక్ వనిత రవినాథ్ మౌనిక మురళి నాయక్ మనసా రవి రాధిక బాలు నాయక్ సునీత లక్ష్మణ్ నాయక్ రజిత అచ్చులాల్ అనిత రాజన్న మంజీ నాయక్ భద్రమ్మ లచ్చి రామ్ నాయక్ రఘు శ్రీధర్ బుజ్జి లక్ష్మణ్ భూక్య సునీత మోహన్ నాయక్ నీలా శ్రీను కమల రమేష్ నవీన్ శ్రీలత బద్రి కిషన్ నాయక్ బోడ బాలమణి రాజేందర్ రాజేశ్వరి విజయ్ చంద్రకళ కిషన్ రాజేశ్వరి భవాని కిషోర్ జానకి ఈరమ్మ మనీ ఝాన్సీ యాకూబ్ రజిత రవీందర్ నాయక్ విమల జాట్ మాల్ ప్రమోద్ బాలాజీ శ్రీను శ్రీలత సంతోష్ బిల్డర్ రాజు రాధా లక్ష్మణ్ నాయక్ మొదలైన వారు విక్రమ్ లావణ్య ఎంగేజ్మెంట్ లో పాల్గొని ఇద్దరినీ ఆశీర్వదించిన బంధుమిత్రులు ముఖ్య నాయకులు అయ్యగారు మంతిని రామ్ శర్మ పూజ చేసి సాంప్రదాయ ప్రకారంగా ఎంగేజ్మెంట్ చేయడం జరిగింది వచ్చి ఆశీర్వదించిన బంధుమిత్రులకు ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలుపుకున్న విక్రమ్ లావణ్య బుజ్జి లక్ష్మణ్ సునీత లక్ష్మణ్ రజిత అచ్చులాల్ అనిత రాజన్న బంధుమిత్రులు

## అంతర్ జిల్లా బైకుల దొంగను అరెస్టు చేసిన కొత్తపేట పోలీసులు

### గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కామెంట్స్

**పలనాడు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 6**

పల్నాడు జిల్లా, గురజాల మండలం, మాడుగుల గ్రామానికి చెందిన అంతర్ జిల్లా బైకుల దొంగ బొప్పూరి మల్లికార్జున రావు అరెస్ట్.. నిందితుడు వద్ద నుండి 50 బైకులు స్వాధీనం చేసుకున్నాం.. స్వాధీనం చేసుకున్న బైకులు విలువ రూ.25,00,000/-..మద్యానికి బానిసై నిందితుడు భార్యకు దూరంగా గుంటూరులో నివాసం రైల్వే స్టేషన్ ఏరియాలోని మడత మంచాల లాడ్జిలో పని చేసుకుంటూ జీవనం..2024 నుండి సుమారుగా సంవత్సరంనర నుండి గుంటూరు, దాచేపల్లి, మాచర్ల, పిడుగురాళ్ల ప్రాంతాల్లో బైక్ దొంగతనాలు.. మాయాబజార్ ప్రాంతంలో నిన్న సాయంత్రం కొత్తపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.. నిందితుడు వద్ద నుండి 15 బైకులు కొనుగోలు చేసిన గురజాలకు చెందిన బైక్ మెకానిక్ రాజశేఖర్, గొర్రెల కాపరి మహేష్ వద్ద నుండి 6 బైకులు, సాతులూరు కి చెందిన బేల్దరు మేస్త్రి నుండి 7 బైకులు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశాం.. స్వాధీనం చేసుకున్న బైకులను, నిందితుడిని కోర్టుకు ప్రవేశపెడుతున్నాం..





నిందితుడును పట్టుకొనడంలో ప్రతిభ కనబరిచిన గుంటూరు ఈస్ట్ డిఎస్పి, కొత్తపేట సీఐ, సిబ్బందికి రివార్డ్స్ అందిస్తున్నాం..

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు తప్పదు: సిపి సజ్జనార్!



నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్:అక్టోబర్ 06 హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ సోమవారం హైదరాబాద్ కమిషనర్ రేట్ పరిధిలోని మాదన్నపేట్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ వ్యవస్థ పనితీరు, పెండింగ్ కేసుల పరిష్కారం, నేరాల గురించి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా స్టేషన్ రికార్డులు, ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, పెండింగ్ కేసులు, క్రైమ్ డీటైల్స్‌ను సజ్జనార్ స్వయంగా పరిశీలించారు. బాధితులకు న్యాయం జరిగేలా పెండింగ్ కేసులను త్వరగా పూర్తిచేయాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. తనిఖీ అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశమైన సీపీ మాట్లాడుతూ..... పోలీసింగ్ అంటే కేవలం చట్ట అమలు చేయడమే కాదు ప్రజలతో నమ్మకం కలిగించే విధంగా పనిచేయ డమే నిజమైన సేవని తెలిపారు. పారదర్శకత, క్రమశిక్షణ, సత్సంబంధాలు పోలీసుల ప్రతిష్ఠను పెంచుతాయని స్పష్టం చేశారు. సుదీర్ఘ విరామం తర్వాత యూనిఫాం వేసుకున్న సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టి తమ దైన మార్క్‌ను చూపించడం ప్రారంభించారు. బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడేవారికి స్ట్రాంగ్ వార్నింగ్‌లు ఇస్తున్నారు. తాజాగా.. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో మందుబాబు లకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గత నాలుగేళ్లుగా టీజీఎస్ఆర్టీసీ ఎండీగా పనిచేసిన సజ్జనార్.. ఇప్పుడు సీపీగా చార్జ్ తీసుకొని ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని డిసైడ్ అయ్యారు.మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ఉక్కుపాదం మోపుతామని.. ఈ నియమాన్ని ఉల్లంఘిస్తే జైల్లో ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.


## బీసీలకు న్యాయం చేసిన సుప్రీంకోర్టు: మంత్రి వాకిటి శ్రీహరి




నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు సుప్రీంకోర్టు తీర్పుతో మార్గం సుగమమైందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ కొందరు దాఖలు చేసిన కేసును కొట్టివేయడంతో, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి చట్టపరమైన బలమొచ్చిందని మంత్రి పేర్కొన్నారు. హైకోర్టులోనూ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందన్నారు.

## న్యాయమూర్తి పై దాడి హేయమైన చర్య :జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



నివాస్ న్యూస్

సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తూమని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్,న్యాయవాది యెర్రా కామేష్ అన్నారు. సోమవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ న్యాయవ్యవస్థ గౌరవం కోసం ప్రజలు,సామాజిక ఉద్యమ కారులు అందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన అమానుష దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని,ఇది ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాదు,మొత్తం న్యాయవ్యవస్థపై, న్యాయ స్వాతంత్ర్యంపై మరియు రాజ్యాంగ విలువలపై జరిగిన ఘోర దాడి అని భావిస్తున్నామని,న్యాయ వ్యవస్థ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యమని ప్రజలందరూ న్యాయవ్యవస్థను విశ్వసిస్తూ ప్రజలందరూ నిరసన తెలపాలని కోరారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా న్యాయమూర్తిపై దాడి చేసిన న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మన గ్రామాన్ని అభివృద్ధి చేసే వాళ్ళకి ఓటు వేద్దాం మన గ్రామాన్నిసురక్షితంగా ఉంచుకుందాం.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్. నియోజకవర్గ.ప్రియమైన భవిష్యత్ స్థానిక సంస్థల ఎన్నికల్లో.మన మాగనూర్ మండలంలో ఎంపీటీసీ,జడ్పీటీసీ సర్పంచ్. గా పోటీ చేసి గ్రామ అభివృద్ధికి పాటుపడే యువ నాయకుల్లారా సమాజ మార్పు కి కృషి చేసే ప్రతి ఒక్కరికి ఇదే బిఎస్పి నుండి మా ఆహ్వానం

ఎన్నికలు అంటేనే ఓట్లు – ఓట్లు అంటేనే కొనుగోలు చేసే సరుకుగా బీరుకు బిర్యానీకి ఓటుని కొని ప్రజలను బానిసలుగా చేసింద్రు.పాలకులు మాత్రం ఐదు సంవత్సరాల వరకు గ్రామ అభివృద్ధిని పట్టించుకోకుండా వారి సొంత అభివృద్ధి ఎజెండాగా పెట్టుకొని వేలకోట్ల ఆస్తులు సంపాదిస్తున్నారు తీరా మన సమస్యల కోసం అడగడానికి వెళితే మీరు నాకు ఊరికే ఓట్లు వేయలేదు నేను ఎంతో డబ్బులు ఖర్చు పెట్టుకున్నాను అంటూ తిరిగి మనమే ప్రశ్నించే సందర్భం. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో త్యాగం చేసి ఓటు హక్కును సంపాదించారు లినీ ఓటు నువ్వు వేసుకుని రాజు అవుతావో! లేదా బానిస అవుతావో! నిర్ణయం నీ చేతుల్లో ఉంది.అని చెప్పారు. ఈ ఓటు అనే మహా వజ్రాయుధాన్ని ఉపయోగించి గ్రామంలో అభివృద్ధికి పాటుపడి సంక్షేమం వైపు నడిపించే ఓ నా యువత ఒక్కసారి ఆలోచించు లిఒక్క పైసా ఖర్చు లేకుండా పోటీ చేస్తే గగెలవడమో! ఓడితే అనుభవమో!తేల్చుకునే సందర్భం వచ్చింది కాబట్టి సమాజ మార్పు కొరకు ఆలోచించే అవకాశం కొరకు ఎదురుచూసే యువత మరియు రాజకీయ నాయకులకు బహుజన్ సమాజ్ పార్టీ నుండి ఇదే మా ఆహ్వానము.

## ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు మక్తల్ ఎస్ ఐ భాగ్యలక్ష్మి

### జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు




నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా.మక్తల్ మండల కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. మక్తల్ బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మక్తల్ పోలీసులు ఆనంద్, శ్రీహరి లు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ధరల బారం ప్రజలపై మోపుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం.

మహిళలకు "ఫ్రీ" అని చెప్పి, పురుషులపై డబుల్ ఛార్జీలు వేస్తోంది
రోజురోజుకూ ఛార్జీల పెంపుతో ప్రజల నడ్డి విరుస్తోంది. ఈ ఖాన్ గ్రెస్ ప్రభుత్వం




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6

దీని కోసం నరేంద్రమోదీ జి ఎస్ టి తగ్గించారు... భారిగా బైక్లు , కార్లు వాహనాలు కోనుగోలు చేసిన జనలు... – ఇప్పటికైనా ఫ్రీ అనే పథకం ఎంత డేంజర్ తెలుసుకోండి

## గుంటూరులో ఘనంగా ఏ.పీ లెదర్ ఇండస్ట్రీస్ (లిడ్ క్యాప్)ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### డెమోక్రసీ ప్రతినిధి మెహర్ బాబా





గుంటూరు న్యూస్:అక్టోబర్,7

గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర 2025,ఏపీ లెదర్ ఇండస్ట్రీస్(లీడ్ క్యాప్)ఆవిర్భావ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఏ.పీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుంటూరు పార్లమెంటరీ సభ్యులు రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, సమాచార శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఈ కార్యక్రమానికి అతిధులుగా, గౌరవ అతిథులుగా విశిష్ట అతిథులుగా,పాల్గొన్న పలువురు మంత్రులు,శాసనసభ్యులు. బాల వీరాంజనేయ స్వామి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, కందుల దుర్గేష్ పర్యాటక సంస్కృతి సినిమా ఆటోగ్రఫీ మంత్రి,ఎం.నాయక్ ఐఏఎస్ ప్రభుత్వ కార్యదర్శి సాంఘిక సంక్షేమ శాఖ,వర్ల రామయ్య ఎక్స్ ఆర్టీసీ చైర్మన్,వలు శాఖల నాయకులు,అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లెదర్ వర్క్ లో ట్రైనింగ్ పొందిన అందరూ యువకులకు నాయకుల చేతులచే సర్టిఫికెట్లు అందించారు. అనంతరం ఈ లిడ్ క్యాప్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా లేడీ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు నేతృతంలో.పలువురు లెదర్ కార్మికులకు బడ్డీ కొట్లను అందించి వాటిని ప్రారంభించిన గుంటూరు పార్లమెంట్ సభ్యులు,మంత్రి చంద్రశేఖర్, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున లెదర్ కార్మిక మాదిగ సహోదరులు, నాయకులు కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## బాధిత కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పిన మంత్రి సీతక్క





ములుగు నివాస్ న్యూస్ అక్టోబర్ 6

నాడు మల్లంపల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన అజ్మీరా జగ్గు అదే గ్రామానికి చెందిన గడ్డం రవి బాధిత కుటుంబాలకు మంత్రి సీతక్క పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ,గ్రామ కమిటీ అధ్యక్షుడు హాట్కర్ స్వామి, సాదం సాంబయ్య,కరివేద రాజిరెడ్డి,మూల రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ భూక్యా రాజునాయక్,దొంతి ప్రతాప్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ భూక్యా అమృతమ్మ,అజ్మీర మోహన్,భూక్యా క్రిష్ణ,మాజీ వార్డు సభ్యులు,రాజబాబు,కందికొండ శ్రవణ్ కుమార్,యూత్ నాయకులు ఐత శ్రీను,రామాచారి, రంజిత్,కువూరస్వామి, సాదం జైపాల్,వెూత్కురి కుమారస్వామి,నంద రవి,సుధాకర్,రాములు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు శుభవార్త. దీపావళి కానుకగా పీఎం కిసాన్ 21వ విడత నిధులు విడుదల

ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6

కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు మరో శుభవార్త అందించడానికి సిద్ధమైంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో భాగంగా 21వ విడత నిధులను విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేసింది.బి జాతీయ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం, ఈ నిధులను దీపావళి పండుగ కానుకగా రైతుల ఖాతాల్లో జమ చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరో వారంలోపే ప్రతి రైతుకు ?2,000 చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయి. ఈ నిర్ణయంతో కోట్లాది మంది రైతన్నలకు పండుగ సమయంలో ఆర్థిక ఊరట లభించనుంది. ఈ నిధుల విడుదలకు సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశం ఉంది. అయితే, లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసే ప్రక్రియ ఇప్పటికే తుది దశకు చేరుకుందని తెలుస్తోంది. కేంద్రం ఈ పథకం కింద అర్హులైన రైతులందరికీ ఏటా మూడు విడతల్లో మొత్తం 6,000 ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ 21వ విడత నగదు బదిలీ ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, లబ్ధిదారులు తమ ఖాతాల్లో డబ్బులు జమ కావడానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలని అధికారులు ముఖ్య సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా, ప్రక్రియను ఇంకా పూర్తి చేయని వారు



వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నారు. అంతేకాకుండా, ఆధార్ కార్డును బ్యాంక్ ఖాతాతో లింక్ చేయని రైతులు వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ రెండు ముఖ్యమైన పనులు పూర్తి కాకపోతే, నిధులు పొందడంలో జాప్యం జరిగే లేదా నిధులు నిలిచిపోయే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పీఎం కిసాన్ పథకం రైతుల ఆదాయాన్ని పెంచడానికి, వారి దైనందిన అవసరాలకు సహాయపడటానికి ఉద్దేశించిన కార్యక్రమం. 21వ విడత నిధులు దీపావళి పండుగ వేళ విడుదల కావడం అనేది రైతు కుటుంబాల్లో మరింత సంతోషాన్ని నింపుతుందనడంలో సందేహం లేదు. అన్నదాతలు తమ వ్యవసాయ పనులకు, ఇతర ఖర్చులకు ఈ డబ్బును వినియోగించుకోవచ్చు. రైతులు తమ వివరాలను సరిచూసుకొని, నగదు జమ అయ్యేందుకు అవసరమైన అన్ని ప్రక్రియలను సకాలంలో పూర్తి చేసుకోవడం ఉత్తమం.

## అంతర్ జిల్లా దొంగ అరెస్టు

గుంటూరు జిల్లా ప్రతినిధి : వివిధ జిల్లాల్లో ద్విచక్ర వాహనాల చోరీ కేసుల్లో ఒక యువకుడ్ని అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.25 లక్షల విలువైన 50 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ తెలిపారు. గుంటూరులోని పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కొద్ది రోజులుగా కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి, రైల్వేస్టేషన్, గుంటగ్రౌండ్, ఇతర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని, దీంతో నిఘా పెట్టగా గురజాలకు చెందిన బొప్పూరి మల్లికార్జునరావు దొరికాడని తెలిపారు. అతని కదలికలను పసిగట్టి మాయ బజార్లోనీ గౌరీ శంకర్ థియేటర్ పరిసరాల్లో దొంగిలించిన బైకులు అమ్మడానికి తిరుగుతుండగా అదుపులోకి తీసుకుని విచారించగా మొత్తం వ్యవహారం బయటపడిందని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో పాత బైకులు, అరిగిపోయిన తాళాలు ఉన్న బైకులను మారు తాళాలు ఉపయోగించి దొంగతనం చేస్తూ వాటిని అమ్ముకుంటూ మద్యం తాగుతుండేవాడని, పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచర్ల, పాత గుంటూరు, లాలాపేట, అరండల్‌పేట ప్రాంతాల్లో కూడా వాహనాలను దొంగిలిస్తున్నాడని, వీటిని తనకు పరిచయం ఉన్న పలువురుకి వాహనాలను విక్రయిస్తూ సొమ్ములు తీసుకునేవాడని తెలిపారు. గతంలో తాపీ మేస్త్రీగా పనిచేస్తూ దురలవాట్లకు బానిసై వాహనాలను దొంగతనం చేస్తున్నాడని చెప్పారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మొత్తం 50 వాహనాలను దొంగిలించగా వాటిల్లో గుంటూరు కొత్తపేటలో 14, పాత గుంటూరులో 4, లాలాపేటలో 4, అరండల్‌పేటలో 8, పిడుగురాళ్లలో 2, దాచేపల్లిలో 4, మాచర్లలో ఒకటి రికవరీ చేసినట్టు ఎస్పి వివరించారు. మొత్తం 50 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని, వీటిల్లో 37 వాహనాల బైకుల యజమానుల చిరునామాలు గుర్తించామని, 13 వాహనాల చిరునామాలు ఇంకా దొరకలేదని తెలిపారు.

# కురుపాం గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు మృతి బాధాకరం



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6

కురుపాంలోని బాలికల గురుకులంలోని విద్యార్థినులు అనారోగ్యానికి గురైన విషయం తెలిసి బాధపడ్డాను. అక్కడ నెలకొన్న పరిస్థితిపై జిల్లా అధికారులు, వైద్యుల నుంచి వివరాలు తీసుకున్నాను. అక్కడి పిల్లలు కామెర్లు, సంబంధిత లక్షణాలతో అనారోగ్యానికి గురైనట్లు తెలిపారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఇద్దరు విద్యార్థినులు వేర్వేరు రోజుల్లో ఇంటి దగ్గర ఒకరు, మరొకరు ఆసుపత్రిలో మృతి చెందినట్లు వివరించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. విశాఖపట్నం కేజీహెచ్ లో 37 మంది విద్యార్థినులకు చికిత్స అందిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినులకు మెరుగైన చికిత్స అందించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకొంటుంది. అదనపు వైద్య, ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేసుకొని నిరంతరం వారి ఆరోగ్య పరిస్థితిని పరీక్షించాలని అధికారులకు స్పష్టం చేయడమైనది. త్వరలో కురుపాం వెళ్ళి గురుకులంలో పరిస్థితిని పరిశీలిస్తాను.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6

తెలంగాణఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

# రాయదుర్గంలో రికార్డు ధరకు భూమి విక్రయం.




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6

టి ఎస్ ఐ ఐ ఐసి నిర్వహించిన వేలంలో రికార్డు ధర. ఒక్క ఎకరాకు రూ.177 కోట్లు మొత్తం 7.67 ఎకరాలు.. రూ.1357.59 కోట్లకు విక్రయం.

# అక్టోబరు 07న పౌర్ణమి గరుడ సేవ




తిరుమల నివాస్ న్యూస్ అక్టోబర్ 6

తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబరు 07వ తేదిన పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరుగనుంది. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. టీటీడీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారిచే జారీ చేయబడినది.

# ఎవరెస్టుపై మంచు తుపాను.. చిక్కుకున్న 1000 మంది



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6

ఎవరెస్టుపై మంచు తుపాను సంభవించడంతో 1000 మంది సందర్శకులు చిక్కుకుపోయారు. పర్వతం తూర్పువైపు క్యాంప్‌సైట్ల వద్ద చిక్కుకున్న వారిని కాపాడేందుకు అధికారులు సహాయక చర్యలు ప్రారంభించారు. ఇప్పటివరకు 350 మందిని కాపాడినట్లు సమాచారం. కర్మ వ్యాలీని సందర్శించేందుకు వీరంతా వెళ్లారు. చైనాలో సెలవు దినాలు కావడంతో ఎక్కువ మంది పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఇక్కడి వాతావరణం కఠినంగా, చాలా చల్లగా ఉంటుందని.. హైపోథెర్మియా బారిన పడే అవకాశముందని ఓ ట్రెక్కింగ్ టీమ్ సభ్యుడు తెలిపారు. తుపాను అకస్మాత్తుగా సంభవించిందని మరొకరు పేర్కొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యం కవలలకు జన్మనిచ్చి బాలింత మృతి



కాకినాడ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 6

ఆంధ్రప్రదేశ్ కాకినాడ జిల్లా, తుని ప్రభుత్వ ఆసుపత్రిలో రత్నకుమారి అనే మహిళా శనివారం ఉదయం ఇద్దరు మగ కవల పిల్లలకు జన్మనిచ్చి మరణించింది. డెలివరీ తర్వాత ఆమెకు ఎక్కువగా బ్లీడింగ్ అవుతున్నా, వైద్యులు పట్టించుకోలేదని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. పరిస్థితి విషమించడంతో ఆమెను కాకినాడకు తీసుకెళ్తుండగా కోమాలోకి వెళ్ళింది. దీంతో తిరిగి తుని ఆసుపత్రికి తీసుకొచ్చారు. అయితే అక్కడ డాక్టర్లు చనిపోయిన ఆమెకు చికిత్స చేస్తున్నట్టుగా నటించారని బంధువులు ఆరోపిస్తున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు షెడ్యూల్ ఖరారు!




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6

తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు షెడ్యూలు విడుదల అయింది నవంబర్ 11న ఉప ఎన్నిక నవంబరు 14న ఓట్ల లెక్కింపు జరగనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్, వెల్లడించారు.జూబ్లీహిల్స్ పరిధిలో మొత్తం 3,92, 66 9 మంది ఓటర్లు ఉన్నారు.

హైదరాబాద్‌మహా నగరం లో ఉన్న ఈ నియోజకవర్గం ఆర్థికంగా, సామాజికంగా అత్యంత ముఖ్యమైనది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి, గత ఎన్నిక ల్లో గెలిచిన బీఆర్‌ఎస్‌కు ఈ స్థానం అత్యంత కీలకం. ఈ ఎన్నికల ఫలితం రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తుంది.

ఇప్పటికే కాంగ్రెస్ నాయకత్వం జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపికపై సుదీర్ఘ కసరత్తు చేసి.. నలుగురు కీలక నేతలతో కూడిన సంక్షిప్త జాబితాను ఏఐసీసీ కి పంపింది. ఈ జాబితాలో నవీన్ యాదవ్, సీఎన్ రెడ్డి, బొంతు రామ్మోహన్, అంజన్ కుమార్ యాదవ్ వంటి నేతల పేర్లు ఉన్నా యి. కాంగ్రెస్ అధిష్ఠానం త్వరలోనే తుది అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది.

బీఆర్ఎస్, బీజేపీ వైఖరి..

ముఖ్య ప్రతిపక్షమైన భారత్ రాష్ట్ర సమితి ఈ ఉపఎన్నికలో తమ సిట్టింగ్ బలాన్ని నిలబెట్టుకోవాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు టికెట్‌ను కేటాయించారు. ఇక మరోవైపు భారతీయ జనతా పార్టీ కూడా ఇక్కడ తమదైన శైలిలో పోటీని పెంచేందుకు సమాయత్త మవుతోంది. అభ్యర్థి ఎంపిక కోసం ఓ కమిటీని ఏర్పాటు చేశారు.

ఇలా జూబ్లీహిల్స్‌లో త్రిముఖ పోరు ఉండే అవకాశం ఉంది. ఈ ఉపఎన్నికలో విజయం సాధిస్తే.. అది రాష్ట్రంలో ఏ పార్టీ ప్రజల ఆమోదాన్ని కలిగి ఉందో రుజువు చేస్తుంది.మరో ముఖ్యమైన రాజకీయ పరిణామం ఏమిటంటే.. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో ఉన్న న్యాయ వివాదం.


ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహా కీలక మంత్రులు 42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో బలమైన వాదనలు వినిపిం చడం కోసం ఢిల్లీలోని సీనియర్ న్యాయవాదు లతో చర్చలు జరపడం, రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీల మద్దతు పొందడానికి కాంగ్రెస్ చేస్తున్న వ్యూహా త్మక ప్రయత్నంగా కనిపిస్తోంది.

# ట్రాప్ హౌస్ పార్టీ" పేరుతో ఫామ్ హౌసులో 50 మంది మైనర్ల మత్తు పార్టీ

## ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం..ఇద్దరు గంజాయి తీసుకున్నట్టు నిర్ధారణ

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6

హైదరాబాద్ – మొయినాబాద్ ప్రాంతంలోని ఓక్స్ ఫామ్ హౌసులో డ్రగ్స్ పార్టీ జరుగుతుందని అనుమానంతో దాడి చేసిన రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు ఫామ్ హౌసుకు వెళ్లి చూడగా 50 మంది మైనర్లు ఉన్నట్టు గుర్తించి, 6 నిర్వాహకులు, 9 విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఎస్‌వోటీ అధికారులు అక్కడున్న వారికి రక్త పరీక్షలు చేయగా, ఇద్దరు మైనర్లు గంజాయి సేవించినట్టు నిర్ధారణ "ట్రాప్ హౌస్. 9 ఎం ఎం" అనే పేరుతో ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ నిర్వహిస్తూ, ట్రాప్ హౌస్ పార్టీ నిర్వహిస్తున్నామని ప్రకటనలు విడుదల చేసిన హైదరాబాద్ నగరానికి చెందిన ఒక డీజే శనివారం సాయంత్రం 6 గంటల నుండి అర్ధరాత్రి 2 గంటల వరకు ఈ పార్టీ ఉంటుందని, మీరు జీవితంలో ఎన్నడూ చూడని ఆనందం పొందుతారని ప్రకటనలు విడుదల సింగిల్‌గా వస్తే రూ.1600, జంటగా వస్తే రూ.2800 అంటూ ఎంట్రీ పాస్ ధరలు వెల్లడి దీంతో 50 మంది మైనర్లు మొయినాబాద్ పార్టీకి చేరుకుని, మత్తులో మునిగి తేలుతుండగా దాడి చేసి వారిని పోలీస్ స్టేషన్లో అప్పగించిన ఎస్‌వోటీ అధికారులు కేసు నమోదు చేసి, మైనర్ల కుటుంబాలకు సమాచారమిచ్చిన పోలీసులు.




# సీఎం చంద్రబాబు చేతుల మీదుగా రేపు స్వచ్ఛతా అవార్డులు

## 21 కేటగిరిల్లో మున్సిపాలిటీలు, పంచాయితీలు, పారిశుద్ధ్య కార్మికులకు అవార్డులు ప్రదానం

## విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛతా అవార్డుల ప్రదాన కార్యక్రమం

విజయవాడ నివాస్ న్యూస్ అక్టోబర్ 6

అమరావతి స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రేపు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛతా అవార్డులు ప్రదానం చేయనున్నారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాల్లో ఉత్తమ పనితీరు కనపరిచిన సంస్థలు, వ్యక్తులు, ప్రభుత్వ శాఖలకు ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రేపు సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న స్వచ్ఛాంధ్ర అవార్డుల కార్యక్రమంలో భాగంగా వీటిని అందించనున్నారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ స్వచ్ఛతను పాటించటంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలకు అవార్డులు సీఎం చేతుల మీదుగా అందచేయనున్నారు. మొత్తం 21 కేటగిరీల్లో రాష్ట్రస్థాయిలో 69 అవార్డులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రదానం చేయనున్నారు. జిల్లా స్థాయిలో 1,257 అవార్డులు విజేతలకు అందించనున్నారు. స్వచ్ఛ మునిసిపాలిటీలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ స్కూల్స్, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమల కేటగిరీల్లో ఈ అవార్డులు ఇవ్వనున్నారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు గానూ రాష్ట్ర స్థాయిలో 6 మున్సిపాలిటీలు, 6 గ్రామ పంచాయతీలు ఎంపికయ్యాయి. మంగళగిరి –తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్,



తాడిపత్రి, బొబ్బిలి, పలమనేరు, ఆత్మకూరు, కుప్పం మున్సిపాలిటీలు సీఎం చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నాయి. స్వచ్ఛ గ్రామ పంచాయితీలుగా ఎంపికైన అనకాపల్లి జిల్లా చౌడువాడ, ప్రకాశం జిల్లా ఆర్ఎల్ పురం, కోనసీమలోని లొల్ల, కృష్ణా జిల్లాలోని చల్లపల్లి, కడప జిల్లాలోని చెన్నూరు, చిత్తూరు జిల్లాలోని కనమకులపల్లె సీఎం చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నాయి. స్వచ్ఛతకు పెద్దపీట వేసిన పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, స్వయం సహాయక సంఘాలకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు అవార్డులు అందించనున్నారు.

# రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని ఉపేక్షించేది లేదు


## ప్రజల ప్రాణాలకు చేటు చేసే నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపండి

## ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులపై కఠిన చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశం

## నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్న సీఎం

అమరావతి నివాస్ న్యూస్ అక్టోబరు 6

రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ప్రజల ప్రాణాలకు చేటు చేసే నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశించారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువులో నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. నకిలీ మద్యం వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్‌తో ఆదివారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఇందులో భాగంగా ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంపై అధికారులు ముఖ్యమంత్రికి వివరాలు తెలిపారు. ములకలచెరువులో జరిపిన ఎక్సైజ్ శాఖ తనిఖీల్లో ముందుగా కొందరు వ్యక్తులు నకిలీ మద్యం బాటిళ్లతో పట్టుబడ్డారని..., వారిని విచారించి సేకరించిన సమాచారం అధారంగా ములకలచెరువు గ్రామంలో సోదాలు నిర్వహించామని అధికారులు సీఎంకు వివరించారు. ములకలచెరువు సమీపంలోని కదిరినత్తునికోట గ్రామంలో నిర్వహించిన తనిఖీల్లో నకిలీ మద్యం తయారీ కేంద్రం బయటపడిందని అధికారులు సీఎంకు తెలియజేశారు. నకిలీ మద్యం తయారు చేస్తున్న 14 మందిని గుర్తించి 10 మందిని అరెస్టు చేశామని అధికారులు తెలిపారు. అలాగే, ఫేక్ లేబుల్స్, వివిధ బ్రాండ్ల నకిలీ మద్యం బాటిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఎ1గా అద్దేపల్లి జనార్ధన్ రావు అనే వ్యక్తిని గుర్తించామని అతనికి విజయవాడలో ఒక బార్ లైసెన్సు ఉ ందని ముఖ్యమంత్రికి తెలిపారు. నకిలీ మద్యం దందాకు ములకలచెరువుకు వచ్చాడని తెలిపారు. ఇక్కడ తయారైన మద్యాన్ని పెద్దతిప్పసముద్రంలోని ఆంధ్రా వైన్స్, ములకలచెరువులోని రాక్ స్టార్ వైన్స్‌లో విక్రయించినట్టు తెలిపారు. ఈ నకిలీ మద్యం తయారీలో ఇతనే ప్రధాన నిందితుడని, తమిళనాడుకు చెందిన నలుగురు వ్యక్తులను, ఒడిశాకు చెందిన వారిని కూడా నియమించుకున్నాడని తెలిపారు. నకిలీ మద్యం సరఫరాకు ఓ డ్రైవర్‌ను కూడా నియమించుకున్నట్టు వివరించారు. అద్దేపల్లి జనార్ధన్ రావు



పల్లా శ్రీనివాసరావు M.Tech, MBA
MLA - గాజువాక
రాష్ట్ర అధ్యక్షులు
తెలుగుదేశం పార్టీ

జాతీయ కార్యాలయం, ఎన్.టి.ఆర్. భవన్, ఆత్మకూరు గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు - 522 503. ఆంధ్రప్రదేశ్.

తేది : 05.10.2025

పత్రికా ప్రకటన

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీ నాయకులు దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, కట్టా సురేంద్ర నాయుడులను తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేసి, తగిన విచారణ చేపట్టాలని నిర్ణయించడం జరిగింది.

(పల్లా శ్రీనివాస్ రావు)
రాష్ట్ర అధ్యక్షులు,
తెలుగుదేశం పార్టీ

సూచనల మేరకు నకిలీ మద్యం తయారు చేస్తున్న అంశాన్ని మిగతా నిందితులు అంగీకరించారని సీఎంకు తెలియజేశారు. నకిలీ మద్యాన్ని విక్రయించిన రాక్ స్టార్ లైసెన్స్ టి రాజేష్ అనే వ్యక్తి పేరిట ఉందని, రాజేష్‌కు సంబంధించిన వాహనంలోనే నకిలీ మద్యం రవాణా చేస్తుంటే తాము పట్టుకున్నట్టు తెలిపారు. రెండు వైన్ షాపులపైన సోదాలు నిర్వహించి, సీజ్ చేశామని తెలిపారు. ప్రధాన నిందితుడు జనార్ధన్ రావు ప్రస్తుతం విదేశాల్లో ఉన్నట్టు గుర్తించామని అధికారులు వివరించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నామని ఎక్సైజ్ అధికారులు సీఎంకు తెలిపారు. స్థానిక నాయకుడు జయచంద్రారెడ్డి పాత్రపై కూడా సమగ్ర విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఒక ప్రణాళికతో అద్దేపల్లి జనార్ధన్ రావు ఏర్పాటు చేసిన ఈ లిక్కర్ తయారీ కేంద్రానికి కొందరు స్థానికుల సహకారం కూడా ఉన్నట్టు గుర్తించామని అధికారులు వివరించారు. ఏ1 జనార్ధన్ రావు, ఏ2 కొట్టారాజు, ఏ5 పి రాజేష్, ఏ12 కె శ్రీనివాసరావులును అరెస్టు చేయాల్సి ఉందని అధికారులు వివరించారు. ఆర్థిక లావాదేవీలతో పాటు నకిలీ మద్యాన్ని ఎక్కడెక్కడకు సరఫరా చేశారన్న అంశాన్ని లోతుగా దర్యాప్తు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ దీనిపై అన్ని కోణాల్లో విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిందితులు ఎంతటి వారైనా వదలొద్దని సీఎం స్పష్టం చేశారు.

నివాస్ న్యూస్ మంగళవారం.07.10.2025

## విజయవాడ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర అవార్డుల కార్యక్రమం.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6**

కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. 69 రాష్ట్రస్థాయి, 1,257 జిల్లాస్థాయి అవార్డులను అందించిన సీఎం చంద్రబాబు. పారిశుద్ధ్య కార్మికులు నిజమైన సేవకులు.. హైదరాబాదు క్లీన్‌నగరంగా ఆనాడు తయారు చేశాం. స్వచ్ఛ ఆంధ్రా అవార్డ్స్ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషానిచ్చింది. పారిశుద్ధ్య కార్మికులు ఆపరేషన్ సిందూర్ వీరుల్లా కనిపిస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులను మనం గౌరవించుకోవాలి. 2047 నాటికి భారత్ నెంబర్ వన్ దేశంగా నిలుస్తుంది. అన్ని రంగాల్లో ఏపీ దూసుకెళ్తుంది : సీఎం చంద్రబాబు

## టాటా గ్రూపు చైర్మన్ చంద్రశేఖరన్‌తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6**

ముంబయిలో భేటీ అయ్యారు. ఈ భేటీలో టాటా పవర్ రెన్యూవబుల్స్ సీఈవో సంజయ్ కుమార్ బంగా, ఇండియా హెూటల్స్ ఎండీ పునీత్ ఛత్వాల్, టాటా ఎలక్సి సీఈవో మనోజ్ రాఘవన్, టాటా ఆటో కాంప్ సీఈవో మనోజ్ కోల్హాత్కర్, టాటా అడ్వాన్స్ డ్ సిస్టమ్స్ సీఈవో సుకరన్ సింగ్, టాటా ఎలక్ట్రానిక్స్ ఎండీ రణధీర్ ఠాకూర్, టాటా కెమికల్స్ ఎండీ ఆర్.ముకుందన్, టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఈవో వినాయక్ పాయ్, ఎస్ టి టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ సీఈవో బిమల్ ఖండేల్వాల్ పాల్గొన్నారు. విశాఖపట్నంలో ఈ నెలలో నిర్వహించనున్న టీసీఎస్ డెవలప్ మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా మంత్రి నారా లోకేష్ టాటా ప్రతినిధులను ఆహ్వానించారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధిలో టాటా భాగస్వామ్యం కావాలని, అన్నిరంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు.

## అక్టోబర్ 07,రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతి

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
### కర్నూలులో రాష్ట్రస్థాయి జయంత్యోత్సవం
### తరలిరానున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6**

అమరావతి అక్టోబర్ మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నారు. కర్నూలులో రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. గతేడాది నుంచి మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయిస్తూ ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. అక్టోబర్ ఏడో తేదీన మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ కలెక్టర్ల నేతృత్వంలో వాల్మీకి జయింతిని నిర్వహించనున్నామన్నారు. కర్నూలులో రాష్ట్ర స్థాయి వాల్మీకి జయంత్యోత్సవాన్ని చేపట్టనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ కార్యక్రమానికి మంత్రి టీజీ భరత్ సహా పలువురు ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారన్నారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని యువగళం పాదయాత్రలో మంత్రి లోకేశ్‌కు అప్పట్లో భారీ సంఖ్యలో వినతులు అందాయన్నారు. ఈ నేపథ్యంలో బీసీల ఆత్మగౌరవానికి ప్రాముఖ్యతనిస్తూ, ఇచ్చిన హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతిని నిర్వహించాలని నిర్ణయం తీసుకుందని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా తొలేళ్ల సంబరం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

విజయనగరం టౌన్ : విజయనగరం పైడితల్లి అమ్మవారి తొలేళ్ల సంబరం సోమవారం ఘనంగా జరిగింది. అమ్మవారి ఆలయం నుంచి కోట వరకు ఘటాలు ఊరేగింపుగా వెళ్లి కోటలోని రౌండ్ మహల్‌లో ఘటాలు ఉంచి పూజలు చేశారు. అనంతరం కోట ఎదురుగా ఘటాలను ఉంచి పూజారి రైతులకు వరి విత్తనాలు పంపిణి చేశారు. రైతుల ఆ విత్తనాలు తీసుకొని వెళ్ళి పొలాల్లో చల్లితే, వ్యాపారులు ఇంటిలో పెట్టుకుంటే మంచి పంటలు, లాభాలు చేకూరుతాయని వారి నమ్మకం. అనంతరం వేకువ జామున అమ్మవారి ఆలయం ఎదురుగా ఘటాలు పెట్టి భక్తులు దర్శనం కోసం ఉంచుతారు. వేడుకంతా వేద మంత్రాలు , మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు తొలేళ్ల ఉత్సవంలో పాల్గొన్నారు.

## కల్తీ మద్యంపై విమర్శించే అర్హత జగన్‌కు ఎక్కడుంది? మంత్రి నారా లోకేశ్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6**

కల్తీ మద్యం తయారీదారులను పట్టుకున్నదే మా ప్రభుత్వం. నిందితుల్లో ఇద్దరు టీడీపీ నేతలుంటే.. వారిని సస్పెండ్ చేశాం. ఐదేళ్లలో మీరేం చేశారో మర్చిపోయి.. విమర్శలు చేయవద్దు. జే బ్రాండ్స్‌తో వేలాదిమంది ప్రాణాలు తీశారు.. కల్తీ మద్యం వల్ల చనిపోతే నిందితులను కాపాడేందుకు యత్నించారు. కల్తీ మద్యం బాధితుల పట్ల జోగి రమేష్ అహంకారంగా మాట్లాడారు. పోతే పోయారు.. ఇంకా ఏడుస్తారేంటి అని జోగి రమేష్ మాట్లాడారు : మంత్రి నారా లోకేష్

## ముగిసినసైన్సు ఎగ్జిబిషన్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

విజయనగరం టౌన్ : రెండు రోజుల పాటు స్థానిక ఎంఆర్ హై స్కూల్ లో విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ సోమవారం సాయంత్రంతో ముగిసింది. సోమవారం ఎగ్జిబిషన్ చూసేందుకు అధిక సంఖ్యలో విద్యార్థులు,తల్లి తండ్రులు హాజరయ్యారు. గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు సైన్స్ ఎగ్జిబిషన్ ను తిలకించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు గురించి,దాని పని గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో డిఇఒ యు.మాణిక్యంనాయుడు విజేతలకు బహుమతులు అందజేశారు. రామతీర్థం జెడ్‌పి హైస్కూలు కె.షణ్ముఖరావు మొదటి స్థానం, వల్లాపురం జెడ్‌పి హైస్కూలు డి.హరినాథ్ ద్వితీయ స్థానం, సిహెచ్ హర్షిత (ఇంటర్), తృతీయ స్థానం, ఎ.సాయికృష్ణ (ప్రభుత్వ ఐటిఐ) విజేతలుగా నిలిచారు. విద్యార్థులు తరుపున ఉపాద్యాయులు బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో ఉప విద్యా శాఖ అధికారి వెంకటరమణ, విద్యా శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మంచు పర్వతంలో చిక్కుకున్న వెయ్యి మంది పర్వతారోహకులు ?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 06**

ఎవరెస్టుపై మంచు తుఫాన్ సంభవించడంతో వేయి మంది పర్వతారోహకులు చిక్కుకుపోయారు పర్వతం తూర్పు వైపు క్యాంపు సైట్ల వద్ద చిక్కుకున్న వారిని కాపాడేందుకు అధికారులు సహాయక చర్యలు ప్రారంభించారు ఇప్పటివరకు 350 మందిని కాపాడినట్టు సమాచారం.. ప్రపంచంలోనే ఎత్తైన శిఖరమైన ఎవరెస్ట్‌పై వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.

టిబెట్ వైపున సంభవించిన భారీ మంచు తుపాను కారణంగా దాదాపు వెయ్యి మంది పర్వతారోహకులు పర్వతంపైనే చిక్కుకుపో యారు.వారిని సురక్షితంగా కిందకి తీసుకువచ్చేందుకు అధికారులు, స్థానిక సిబ్బంది ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టారు.

సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు, ప్రతికూల పరిస్థితుల్లోనూ సహాయక చర్యలను కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు సుమారు 350 మందిని సురక్షితంగా కిందికి తీసుకొచ్చి, క్యుదాంగ్ అనే సమీప పట్టణానికి తరలించినట్లు అధికారులు తెలిపారు.

అయితే, భారీగా మంచు చరియలు విరిగిపడటంతో మార్గాలన్నీ పూర్తిగా మూసుకుపోయాయి. వాటిని తొలగించేందుకు వందలాది మంది సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు.

టిబెట్ వైపున ఉన్న ఎవరెస్ట్ తూర్పు వాలుపై శుక్రవారం సాయంత్రం మొదలైన హిమపాతం, ఆదివారం నాటికి భీకరమైన మంచు తుపానుగా రూపుదాల్చిం ది. ప్రస్తుతం చైనాలో జాతీయ సెలవులు కొనసాగుతుండటంతో, ఎవరెస్ట్‌ను అధిరోహించేం దుకు పెద్ద సంఖ్యలో పర్వతారోహకులు, హైకర్లు అక్కడికి చేరుకున్నారు.



ఇదే సమయంలో తుపాను విరుచుకుపడటంతో వారంతా వివిధ క్యాంప్ సైట్లలో చిక్కుకుపోయినట్లు తెలిసింది.పర్వతంపై చిక్కుకున్న వారు తీవ్రమైన చలితో ఇబ్బందులు పడు తున్నారు. వీరిలో కొందరు ఇప్పటికే హైపోథెర్మి యా శరీర ఉష్ణోగ్రత అత్యంత వేగంగా పడిపోవడంబారిన పడినట్లు సహాయక బృందాలు వెల్లడించాయి.

పరిస్థితి తీవ్రతను గమనించిన అధికారులు, ఆదివారం నుంచే ఎవరెస్ట్ పైకి వెళ్లేందుకు కొత్తగా అనుమతులు ఇవ్వడాన్ని తాత్కాలికంగా నిలిపి వేశా రు. సాధారణంగా అక్టోబర్ నెలలో ఈ ప్రాంతంలో వాతావరణం కఠినంగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

## విజయవాడ మంత్రి నారాయణపై మరోసారి ప్రశంసలు కురిపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.

**విజయవాడ నివాస్ న్యూస్**

అక్టోబర్ 6 రాష్ట్రస్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల బహుకరణ కార్యక్రమంలో మంత్రి నారాయణపై సీఎం పొగడ్తలు. కంగ్రాట్యులేషన్స్ నారాయణ గారు అంటూ సభాముఖంగా అభినందనలు తెలిపిన సీఎం. రాష్ట్రంలో పేరుకుపోయిన 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఏడాదిలోనే మొత్తం క్లీన్ చేసినందుకు మంత్రి నారాయణకు,మున్సిపల్ శాఖకు అభినందనలంటూ వ్యాఖ్యానించిన సీఎం. గతేడాది అక్టోబర్ 2 కు రాష్ట్రంలో 85 లక్షల టన్నుల లెగసీ వేస్ట్ పేరుకుపోయి ఉందన్న ముఖ్యమంత్రి.ఏం చేస్తారో తెలియదు..కానీ వచ్చేఅక్టోబర్ 2 కు మాత్రం ఈ చెత్త పూర్తిగా ఎత్తేయా



ల్సిందే..ఎట్ల ఊడుస్తారో ఊడ్చమన్నానన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.ధృడ సంకల్పంతో పనిచేసిన నారాయణగారికి అభినందనలు అంటూ ప్రశంసలు.

# పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేయాలనేది లక్ష్యం

### 2027లో గౌరవ ప్రధాని మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం
### పోలవరం పనుల ప్రగతిపై కేంద్రం సంతృప్తి
### ఢిల్లీలో సమీక్ష సమావేశం అనంతరం మంత్రి రామానాయుడు వివరాలు వెల్లడి

**ఢిల్లీ/ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6**

పడకేసిన 'పోలవరం' పనుల ను పట్టాలెక్కించి, పరుగులు తీయిస్తున్న, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వ పనితీరు పట్ల కేంద్రం పూర్తి సంతృప్తిని వ్యక్తం చేసినట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఢిల్లీలో సోమవారం కేంద్ర జల శక్తి మంత్రి పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన పోలవరం పనుల సమీక్షా సమావేశం వివరాలను మంత్రి మీడియాకు వివరించారు. 2019-24 మధ్య జగన్ ఐదేళ్ల పాలనలో పోలవరానికి జరిగిన నష్టాన్ని, విధ్వంసాన్ని, 2024 లో కూటమి ప్రభుత్వ అధికారం లోకి వచ్చిన తర్వాత పరిస్థితులను చక్కదిద్ది.. పనులను పరుగులు పెట్టిస్తున్న నేటి స్థితి వరకు సమీక్షలో చర్చించామన్నారు. కాలావధి లక్ష్యాన్ని నిర్ణయించుకుని 2027 డిసెంబర్ కల్లా.. వీలైతే పుష్కరాలకు ముందు అంటే అదే ఏడాది జూన్ లోనే పోలవరం పూర్తి చేసి ప్రధాని మోడీ చేతుల మీదుగా జాతికి అంకితం చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని పాటిల్ స్వాగతించారు. సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ కి జీవనాడి, జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం నిర్దేశిత గడువులో పూర్తి చేయడానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర జల శక్తి మంత్రి పాటిల్ హామీ ఇచ్చినట్లు రామానాయుడు స్పష్టం చేశారు. ఇందుకు ఆయనకు, గౌరవ ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్ ఉండటం వల్ల పోలవరం పూర్తి కావడం, పోలవరం నీటితో రాష్ట్రం సస్యశ్యామలం కావడం ఖాయమన్నారు. 2019లో తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 లోనే పోలవరం పూర్తయ్యేదని మంత్రి రామానాయుడు చెప్పారు. 72% పూర్తయిన పోలవరం ప్రాజెక్టు ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల, రివర్స్ పాలన తో నీరుగార్చడం వల్ల ప్రాజెక్టుకు అపార నష్టం జరిగిందని మంత్రి ఆవేదన చెందారు. ప్రాజెక్ట్ కు జరిగిన నష్టం తో పాటు ఐదేళ్లలో రాష్ట్రంలోని అన్నదాతలకు రావలసిన 50 వేల కోట్ల ఆదాయం నష్టపోయినట్లు మంత్రి అంచనా వేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే 23.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు స్థిరీకరణ జరుగుతుందన్నారు. 28.5 లక్షలు మందికి తాగునీరు అందుతుందన్నారు. 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. పోలవరంతో రాష్ట్రం దశ దిశ మారిపోవడం ఖాయమన్నారు. ఈ ఆశయంతోనే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయం పర్యవేక్షణలో ప్రతి 15 రోజులకు సమీక్ష చేస్తూ పనులను పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా అత్యంత కీలకమైన డయాఫ్రమ్ వాల్ 1398 మీటర్లకు గాను ఇప్పటికి 686 మీటర్లు అంటే 56% పూర్తయినట్లు చెప్పారు. ప్రస్తుత వర్షాకాలంలో రోజుకి 5 లక్షలు పైగా క్యూసెక్కులు వరద నీరు ప్రవహిస్తున్నా పనులు ఆపలేదన్నారు. అదే జగన్ ఐదేళ్ల హయాంలో ఎగువ, దిగువ కాఫర్ డ్యాముల మధ్య వరద నీరు రిజర్వాయర్ ను తలపించే దన్నారు. ఇలా జరగకుండా బట్రస్ డ్యామ్ నిర్మించి



సిపేజీని అరికట్టామన్నారు. పోలవరం ప్రాజెక్టుకి నాటి జగన్ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని, దశల వారి జరిగిన విధ్వంసాన్ని మంత్రి కళ్ళకు కట్టినట్లు వివరించారు. వారి బాధ్యతా రాహిత్యాన్ని ఎండగట్టారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం 2014-19 మధ్యకాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు పెట్టిన 3750 కోట్లు, జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రియంబర్స్మెంట్ గా వస్తే ఆ నిధులను దారి మళ్లించేసినట్లు రామానాయుడు వివరించారు.

**ప్రాజెక్టుకి నిధుల సమస్య లేదు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలవరం ప్రాజెక్టుకి రూ.12157 కోట్లు కేంద్రం మంజూరు చేయగా ఇప్పటికే 5052 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. చేసిన పనులు తాలూకు వివరాలు ఎప్పటికప్పుడు కేంద్రానికి సమర్పిస్తే, దశల వారీగా నిధులు కేంద్రం మంజూరు చేస్తుందని.. అందువల్ల నిధుల సమస్య లేనే లేదని మంత్రి స్పష్టం చేశారు.

పోలవరం ప్రాజెక్ట్ ఫేజ్ -1కి సంబంధించి (అంటే 41.15 మీటర్ల ఎత్తుకు నీటిని నిలబెట్టే వరకు ) నిర్వాసితులు ఎవరైతే ఉన్నారో వారందరికీ నష్టపరిహారం, కాలనీల నిర్మాణం, వసతులు సమకూర్చడం వంటి అన్ని పనులు 2026 మే నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి చెప్పారు. మొదటి ఫేజ్ లో 20946 మంది నిర్వాసితులు ఉన్నట్లు చెప్పారు. వీరందరికీ 75 కాలనీలు నిర్మించాల్సి ఉండగా ఇప్పటికి 26 పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన 49 ప్రోగ్రెస్ లో ఉన్నాయన్నారు. బ్యాలెన్స్ పనులకు, ఇతర సదుపాయాలు సమకూర్చడానికి రూ. 900 కోట్లు కేటాయించి టెండర్లు పిలిచామన్నారు. ఫేజ్- 2 కి సంబంధించి నిర్వాసితులకు 2027 మార్చి కల్లా కాలనీలు నిర్మించి, సదుపాయాలు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రామానాయుడు చెప్పారు.

పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేమని చేతులెత్తేసిన నాటి ముఖ్యమంత్రి జగన్ కి, గడువు చెప్పి.. ప్రారంభానికి పనులు పరుగులు పెట్టిస్తున్న నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దక్షతకు తేడా గమనించాలని రామానాయుడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మొదటి ఫేజ్ లో 41.15 మీటర్లు కాంటూరు కి సంబంధించి 38వేల 060 కుటుంబాలను గుర్తించామన్నారు. ఇందులో మొదటి విడతలో 20,946, తరువాత రాడార్ సర్వే ద్వారా మరో 17,174 కుటుంబాలకు 75 కాలనీలు అవసరమైతే, నాడు చంద్రబాబు హయాంలోనే 26 కాలనీలు పూర్తి చేశాం.49 కాలనీలో పురోగతిలో ఉన్నాయని వివరించారు

2019-24 జగన్ పరిపాలనా కాలంలో ఒక్కకాలనీలో ఒక్క నిర్వాసితుడి ఇంటికి, అరబస్తా సిమెంట్ గానీ, మౌళిక వసతుల కోసం ఒక్క రూపాయి గానీ ఖర్చు పెట్టలేదని విమర్శించారు. నాడు చంద్రబాబు ప్రభుత్వంలో నిర్మించిన కాలనీలు తప్ప, ఒక్క నిర్వాసితుడి ఇంటిని కూడా పూర్తి చేయలేదని అన్నారు.

## పలువురు ఐపీఎస్ ల రిటైర్మెంట్ జాబితాను విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6**

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

– 1990 బ్యాచ్ కు చెందిన అంజనీ కుమార్. 31.01.2026 సంవత్సరంలో పదవీ విరమణ

– 1991 బ్యాచ్ కు చెందిన మాదిరెడ్డి ప్రతాప్. 30.06.2026 సంవత్సరంలో ఉద్యోగ విరమణ

– 1992 బ్యాచ్ కు చెందిన పి. సీతారామాంజనేయులు. 31.08.2026 సంవత్సరంలో పదవీ విరమణ

– 1992 బ్యాచ్ కు చెందిన కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి. 30.04.2026 సంవత్సరంలో ఉద్యోగ విరమణ

– 1993 బ్యాచ్ కు చెందిన పీవీ సునీల్ కుమార్. 30.06.2026 సంవత్సరంలో ఉద్యోగ విరమణ

– 1994 బ్యాచ్ కు చెందిన ఎన్. బాలసుబ్రమణ్యం. 31.10.2026 సంవత్సరంలో పదవీ విరమణ

– 2005 బ్యాచ్ కు చెందిన జి.. పాల్ రాజు. 31.01.2026 సంవత్సరంలో ఉద్యోగ విరమణ

– 2015 బ్యాచ్ కు చెందిన కె.ఎస్.ఎస్.వి. సుబ్బారెడ్డి. 31.03.2026 సంవత్సరంలో పదవీ విరమణ.

## రష్యా జె ఎఫ్-17 యుద్ధ విమానాల ఇంజెన్లు సరఫరా




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6**

పాకిస్తాన్ వినియోగిస్తున్న చైనా తయారీ జె ఎఫ్-17 యుద్ధ విమానాల కోసం రష్యా ఇంజిన్లను సరఫరా చేయబోతోందన్న వార్తలు సంచలనంగా మారిన వేళ.. అదే జరిగితే భారత్ కేలాభాలుఉంటాయని రష్యా రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. దాని వల్ల పాక్ యుద్ధ విమానాలపై భారత్ కు అవగాహన కుదురుతుందని వివరిస్తున్నారు. భారత ప్రభుత్వంపై విపక్షాలు విమర్శలు చేయడం సరికాదని వారు చెబుతున్నారు. మరోవైపు ఈ ఒప్పందంపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.

# బీసీ రిజర్వేషన్ల జీవోపై ఇవాళ (అక్టోబరర్ 06) సుప్రీంలో విచారణ వాదనలు వినిపించేందుకు రాష్ట్ర సర్కారు రెడీ

**బలమైన వాదనలు వినిపించేందుకు రాష్ట్ర సర్కారు రెడీ**
**సీనియర్ అడ్వకేట్లతో కీలక భేటీ..**
**ఫోన్‌లో చర్చించిన రేవంత్‌రెడ్డి**
**అంతకుముందు తాజా పరిస్థితులను సీఎంకు వివరించిన భట్టి, పొన్నం**

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర సర్కారు జారీ చేసిన జీవో నెం. 9పై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరగనున్నది. కోర్టులో తమ వాదనలు బలంగా వినిపించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం విచారించనున్నది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వకేట్లు అభిషేక్ మను సింఘ్వి, సిద్ధార్థ్ దవే వాదనలు వినిపించనున్నారు.

రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల భవితవ్యం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలును ఈ విచారణ తేల్చే అవకాశం ఉంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే పెరిగిన రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఎలాగైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలన్న లక్ష్యంతో తమ వాదనలు వినిపించి కేసు గెలిచేందుకు రాష్ట్ర సర్కారు ప్రయత్నిస్తున్నది.

ఇదే అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎం రేవంత్‌రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. ఎలాంటి చిక్కులు లేకుండా కేసును పరిష్కరించాలని, ప్రభుత్వం ఏ రకంగా ముందుకు వెళ్లిందనే అంశాలను ఆధారాలతోసహా నివేదించాలని సూచించారు. సీఎం ఆదేశాల మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్‌తో కూడిన బృందం ఢిల్లీకి పయనమైంది. వారు అక్కడ సీనియర్ న్యాయవాదులను కలిసి, కేసులో వాదనల వ్యూహాలపై చర్చించారు. ఢిల్లీలోని న్యాయ నిపుణులు, సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్లు అభిషేక్ మను సింఘ్వి, సిద్ధార్థ్ దవేతో సీఎం రేవంత్‌రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలు, లోకల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహణపై హైకోర్టు గడువు, గవర్నర్, రాష్ట్రపతి వద్ద బిల్లుల పెండింగ్, జీవో 9ని తీసుకురావాల్సిన ఆవశ్యకత, ఇతర అంశాలపై చర్చించారు.

జీవో 9పై వివరణ..

రాజ్యాంగం రాష్ట్రాలకు కల్పించిన అధికారాలతోనే బీసీ రిజర్వేషన్లు పెంచుతూ గత నెల 26న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో ప్రత్యేకంగా ఆర్టికల్? 40 ప్రకారం 'స్థానిక పాలన' అనేది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని పేర్కొన్నది. ఈ అంశాలను ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేయనున్నది. పంచాయతీలు, మున్సిపాలిటీల్లో రిజర్వేషన్లకు సంబంధించి రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డీ(6), ఆర్టికల్ 243 టీ(6) రెండు నిబంధనలు స్థానిక సంస్థల్లో వివిధ వర్గాలకు రిజర్వేషన్లను కల్పించే అధికారాన్ని రాష్ట్ర శాసన సభలకు కల్పిస్తున్నాయి. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్?తెగల (ఎస్టీ)కు మాత్రమే కాకుండా.. బీసీలకు కూడా రిజర్వేషన్లు కల్పించే అధికారం ఈ ఆర్టికల్స్? ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగం ఇచ్చిందని, వీటి ప్రకారమే జీవో ఇచ్చినట్లు ప్రభుత్వం వెల్లడించనున్నది.

అయితే, ప్రధానంగా పంచాయతీరాజ్? చట్టం 285(ఏ) మీద కాస్త సందిగ్ధం నెలకొన్నది. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల పరిమితి 50 శాతం ఎత్తివేస్తూ చేసిన ఈ చట్ట సవరణ ఇంకా గవర్నర్? దగ్గరే పెండింగ్‌లో ఉన్నది. గవర్నర్? దగ్గర ఒక బిల్లు పెండింగ్‌లో ఉండగానే జీవో ఇవ్వడం ద్వారా రిజర్వేషన్లను అమల్లోకి తీసుకురావొచ్చా? అనేది కీలకంగా మారింది. గతంలో ఇలాంటి జీవోలు ఏమైనా ఇచ్చారా ? ఇస్తే ఏ రకంగా అమలు చేశారు? అనేది కోర్టుకు తెలియజేయాల్సి ఉంటుంది.

బలంగా వినిపించాలనుకుంటున్నవి ఇవే

రిజర్వేషన్లు 50 శాతం పరిమితి దాటొద్దు. కానీ, 103వ రాజ్యాంగ సవరణ




ద్వారా ఆర్థికంగా బలహీనవర్గాల (ఈడబ్ల్యూఎస్?) వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50% సీలింగ్‌ను దాటి అమల్లో ఉంది. ఈ విధంగా, సుప్రీంకోర్టు రూలింగ్ అమల్లో లేదని ప్రభుత్వం వాదించనున్నది.

కృష్ణమూర్తి వర్సెస్? సుప్రీంకోర్టులాంటి గత తీర్పుల్లో కోర్టు పేర్కొన్న విధంగా.. ప్రత్యేక సందర్భంలో ఎంపిరికల్ డేటా ఆధారంగా రిజర్వేషన్లను పెంచుకునే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది. ఈ విషయాన్ని కోర్టుకు తెలియజేయనున్నది.

గత ఏడాది నవంబర్‌లో దాదాపు 1,03,889 మంది ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లతో దాదాపు రెండు నెలల పాటు సమగ్ర ఇంటింటి సర్వే జరిపామని, మొత్తం కోటి 12 లక్షల 15 వేల 134 కుటుంబాల నుంచి 3 కోట్ల 54 లక్షల 77 వేల 554 మంది వివరాలు సేకరించినట్లు కోర్టుకు ప్రభుత్వం తెలుపనున్నది. ఒక్కో కుటుంబం నుంచి కులంతోపాటు విద్య, ఆదాయం, వృత్తి, రాజకీయ భాగస్వామ్యంలాంటి 75 కీలక అంశాలపై సమాచారం రికార్డు చేసి .. తెలంగాణలో బీసీల రాజకీయ ప్రాతినిధ్యంలో ఉన్న గ్యాప్‌ను అధ్యయనం చేసిన డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగానే 42 శాతం రిజర్వేషన్ల నిర్ణయం తీసుకున్నామని వెల్లడించనున్నది. ఇది పూర్తిగా బీసీల సామాజిక, రాజకీయ వెనుకబాటుతనాన్ని దృష్టిలో ఉంచుకొని తీసుకున్న చట్టబద్ధమైన నిర్ణయమని ప్రభుత్వం గట్టిగా వాదించనున్నది.

ఎస్టీల రిజర్వేషన్లను గత బీఆర్ఎస్? ప్రభుత్వం 10 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో బిల్లును ఆమోదింపజేసి గవర్నర్‌కు పంపింది. గవర్నర్? దానిని రాష్ట్రపతికి పంపారు. అయితే అది ఆమోదం పొందకముందే అప్పటి ప్రభుత్వం ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రస్తుతం అవి అమలవుతున్నాయి. ఆ తరహాలోనే బీసీలకు గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉండగా జీవో ఇచ్చి రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్టు ప్రభుత్వం తెలియజేయనున్నది.

అటు హైకోర్టులో కొనసాగుతున్న విచారణ..

జీవో-9 అంశంపై ఇప్పటికే తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతున్నది. హైకోర్టు కూడా రిజర్వేషన్ల పెంపు బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండగా, ప్రభుత్వం జీవో ఇవ్వడంపై కొన్ని ప్రశ్నలు లేవనెత్తింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ జీవోపై తుది నిర్ణయం హైకోర్టు విచారణ తర్వాతే ఉంటుందని పేర్కొన్నది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు కేసు విచారణ చేపడుతుందా? లేదా హైకోర్టు ఇచ్చిన తీర్పు తర్వాత దానికి అనుగుణంగా విచారిస్తామని చెబుతుందా? అనేది ఆసక్తికరంగా మారింది.

ఢిల్లీలో కీలక భేటీ..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ఆదివారం రాత్రి ఢిల్లీకి చేరుకున్నారు. తెలంగాణ భవన్‌లోని శబరి బ్లాక్‌లో తెలంగాణ ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ శ్రవణ్, ఇతర అడ్వకేట్లతో భేటీ అయ్యారు. ఇందులో బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయ కర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్, ఇతర అధికారులు పాల్గొన్నారు. సోమవారం కోర్టు ముందుకు రానున్న బీసీ రిజర్వేషన్ల కేసుపై సుదీర్ఘంగా చర్చించారు. కాగా.. సోమవారం మంత్రుల బృందం నేరుగా సుప్రీంకోర్టుకు వెళ్లి, వాదనలు విననున్నట్లు సమాచారం.

# నేటి నుంచే నోబెల్ బహుమతి విజేతల ప్రకటన!

## నోబెల్ బహుమతికి అమెరికా అధ్యక్షుడు దూరం?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6**

ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన నోబెల్ బహుమతులు అక్టోబర్ 6వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ప్రకటించనున్నారు. మొత్తం ఆరు రంగాల్లో రసాయన, భౌతిక, సాహిత్యం, శాంతి, ఆర్థికశాస్త్రం, మెడిసిన్ విభాగంలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి ఈ అవార్డును ప్రకటించ నున్నారు. విజేతల పేర్లను వాలెన్‌బర్గ్‌సాలెన్‌లోని కరోలిన్స్కా ఇన్‌స్టిట్యూట్ లో నోబెల్ అసెంబ్లీ ప్రకటిస్తుంది.

తర్వాత భౌతిక శాస్త్రం నుంచి విజేతలను స్టాక్‌హోమ్‌లోని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటిస్తుంది. సాహిత్యంలో నోబెల్ బహుమతిని అక్టోబర్ 9న స్టాక్‌హోమ్ నుంచే ప్రకటించ నున్నారు. తరువాత 10వ తేదీన నోబెల్ శాంతి బహుమతిని ప్రకటిస్తారు.

ప్రముఖ వ్యాపారవేత్త, శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ మరణం తరువాత ఈ నోబెల్ బహుమతులు అందజేస్తున్నారు.ప్రతి ఏడాది డిసెంబర్ 10న నోబెల్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రోజు ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి. ఈ రోజున నోబెల్ బహుమ తులు గ్రహీతలకు ప్రదానం చేస్తారు. అయితే ఇప్పటి వరకు పలువురు భారత్‌కు చెందిన ప్రముఖులు నోబెల్ పురస్కారాన్ని పొందారు. 1913లో సాహిత్యంలో రవీంద్రనాథ్ ఠాగూర్, సీవీ. రామన్(భౌతికశాస్త్రం-1930), మథర్ థెరిస్సా శాంతి-1979 అమర్త్య సేన(అర్థిక శాస్తం-1998), కైలాస్ సత్యనాథ్ శాంతి-2014 తదితరులు ఈ అవార్డును అందుకున్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నోబెల్ శాంతి పురస్కారంపై గంపెడాశలు పెట్టుకున్నారు. ఎలాగైనా ఈ సారి నోబెల్ పీస్ ప్రైజ్ దక్కించుకోవాల్సిందేనని పట్టుదలగా ఉన్నారు. తాను శాంతిదూతనని పలుమార్లు ప్రకటించుకున్న ట్రంప్ అధికారం చేపట్టిన తొమ్మిది నెలల్లోనే ఏడు యుద్ధాలు ఆపినట్టు గొప్పలుపోతున్నారు. పాకిస్తాన్, ఇజ్రాయెల్ దేశాధినేతలు ట్రంప్‌ను నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేశారు కూడా.

ఈ నెల 10న నార్వేజియన్ నోబెల్ కమిటీ శాంతి పురస్కారాన్ని ప్రకటించ నుంది. ఈ నేపథ్యంలోనే ట్రంప్ ప్రయత్నాలపై ఆసక్తి పెరుగుతున్నది.ఇజ్రాయెల్- అరబ్ దేశాల మధ్య అబ్రహం ఒప్పందం,




కాంగో- రువాండ రెబల్స్, థాయిలాండ్-కంబోడియా వంటి ఘర్షణలను ఆయన నిలిపేసినట్టు ట్రంప్ ప్రకటించుకున్నారు.

భారత్, పాకిస్తాన్ సీజ్‌ఫైర్ చేయించినట్టూ చెప్పారు. భారత్ ఈ వ్యాఖ్యలను ఖండిస్తూనే ఉన్నది. ఈ ఏడింటికితోడు కొత్తగా గాజా శాంతి ప్రతిపాదన కొంత పురోగతి సాధించింది. హమాస్ ఉగ్రవాదులను ఒప్పందాన్ని అంగీకరించా లని పరుగుపెట్టిస్తున్నారు. టైం వేస్ట్ చేస్తే సహించేదే లేదని ఆయన చేస్తున్న హెచ్చరికలు.. నోబెల్ శాంతి ప్రకటన తేదీని డెడ్‌లైన్‌గా పెట్టుకున్నారా? అనే అనుమానాలకు తావిస్తున్నది.

మరోవైపు ట్రంప్ చెబుతున్న ఈ ఘర్షణలు చాలా చిన్నస్థాయివని, కొన్నింటిలో ఆయన పాత్ర పరిమితంగా లేదా శూన్యం గా ఉన్నదనీ నిపుణులు అభిప్రాయపడు తున్నారు. ఇప్పుడు ఇజ్రాయెల్- హమాస్, రష్యా-ఉక్రెయిన్ యుద్ధాలు దీర్ఘకాలంగా, తీవ్రంగా జరుగుతున్నా యని, వీటిని ఆపుతానని ప్రకటించిన ట్రంప్ అందులో విఫలమయ్యారని వివరిస్తున్నారు.

## సి ఐ ఐ పార్ట్నర్షిప్ సమీటును విజయవంతం చేయాలని మంత్రి నారా లోకేష్

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 6**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంలో నవంబర్ 14,15 తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌ను విజయవంతం చేయాలని కోరుతూ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దేశంలోని ప్రధాన పెట్టుబడిదారులతో ముంబయి తాజ్ ప్యాలెస్ హెూటల్‌లో సోమవారం రోడ్ షో నిర్వహించారు. భాగస్వామ్య సదస్సుకు హాజరై ఏపీలో ఉన్న వసతులు, వనరులు, ఇస్తున్న రాయితీలు, పెట్టుబడులపై పూర్తిస్థాయి సమాచారాన్ని తెలుసుకోవచ్చని మంత్రి తెలిపారు. ఈ రోడ్ షోలో టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్, ట్రాఫిగురా సీఈవో సచిన్




గుప్తా, సీఐఐ వెస్టన్ రీజియన్ ఛైర్మన్ రిషికుమార్ బాగ్లా, డిప్యూటీ ఛైర్మన్ విఆర్ అద్వానీ, సీఐఐ ఏపీ ఛైర్మన్ గన్నమని మురళీకృష్ణ, ఏపీ పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ పాల్గొన్నారు.

## ఉద్రిక్తంగా భూ పోరాటం

**తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 6**

తిరుపతి (మంగళం) నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం నాడు పేదలు నిర్వహించిన భూ పోరాటం పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తంగా మారింది. అయితే పోలీసు ఆంక్షలను, జోరువానను లెక్కచేయకుండా పేదలు తమ ఆందోళనను కొనసాగించారు. ప్రైవేటు వ్యక్తులు ఆక్రమిస్తున్న ట్రైనింగ్ అకాడమి స్థలంలోకి ప్రవేశించి ఎర్రజెండాలు ఎగురవేశారు. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం మంగళం పరిధిలోని తిరుమలనగర్ గ్రామపంచాయతీలోని ట్రైనింగ్ అకాడమి స్థలాన్ని పేదలకు మంజూరు చేయిస్తానని చంద్రగిరి ఎంఎల్ఏ పులిపర్తి నాని గతంలో హామీ ఇచ్చారు. అయితే, కొంత కాలంగా ఈ స్థలాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారు. అయినా, అధికారయంత్రాంగం స్పందించలేదు. ఈ నేపథ్యంలో సిపిఎం ఆ స్థలంలోకి ప్రవేశించి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని పేదలకు పిలుపునిచ్చింది. ఆ పిలుపు మేరకు పెద్ద సంఖ్యలో పేదలు తిరుపతి- కరకంబాడి మార్గంలోని బొమ్మల క్వార్టర్స్ వద్దకు ఆదివారం ఉదయం పెద్దసంఖ్యలో చేరుకున్నారు. సిపిఎం నాయకులు కందారపు మురళి ఆధ్వర్యంలో ఎర్రజెండాలు చేపట్టి ఆ స్థలం వద్దకు వెళ్తుండగా, పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడే భైఠాయించి ఆందోళన కొనసాగించారు. పెద్ద ఎత్తున వర్షం కురుస్తున్నా ప్రజలు వెనక్కి తగ్గలేదు. పోలీసులతో వాగ్వివాదానికి దాగారు. ఈ సందర్భంగా కందారపు మురళి మాట్లాడుతూ సర్వే ట్రైనింగ్ అకాడమీ భూములు ఆక్రమణకు గురవుతు న్నాయని తాము



ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని, ఆక్రమణలను అడ్డుకొని నిలువరించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో 2, 700 పట్టాలు పేదలకు ఇచ్చారని, స్థలం నేటికీ చూపలేదన్నారు. అప్పటికి, ఇప్పటికి తేడా ఏమీ కనబడటం లేదన్నారు. ఎంఎల్ఏ ఇళ్లస్థలాలిస్తామంటూ పేదలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న తిరుపతి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రామ్మోహన్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సిపిఎం నేతలు, పేదలతో మాట్లాడారు. పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పారు. మంగళం ప్రాంతంలో ఉన్న పేదలందరికీ తిరుమల నగర్ ప్రాంతంలోనే ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రజలందరూ ఇళ్లస్థలాల కోసం 10వ తేదీన ఆర్డీవో కార్యాలయానికి వచ్చి అర్జీలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమణలు చేయాలని పూనుకుంటే ఎంతటి వారినైనా విడిచిపెట్టేది లేదన్నారు.